T/AP/2024/0929/688/1180



G.Rajesh
CMD, INB MEDIA GROUP


# INB TIMES


తెలుగు దినపత్రిక

Telugu Daily News Paper





ప్రచురణ: , తెలంగాణ సంపుటి : 03 సంచిక : 37 ఎడిటర్ : జి.రాజేష్ శుక్రవారం 01 మే 2026 పేజీలు : 6 వెల రూ. 4.00





## ఏపీ పదో తరగతి పరీక్ష

### ఫలితాలు విడుదల

- 85.25 శాతం ఉత్తీర్ణత నమోదు
- 87.90 శాతం ఉత్తీర్ణతతో బాలిలు టాప్
- 96.07శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ఫస్ట్
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్

2 లో



## మైక్రో ఫైనాన్స్ స్కామ్ కేసు


**మంగ్లీ సోదరుడి అకౌంట్‌కు డబ్బులు నిందితుడు రమావత్ మధు ట్రాన్స్‌ఫర్ బ్యాంకర్లను వివరాలు కోరిన పోలీసులు**

# రీసెర్చ్ సెంటర్లుగా యూనివర్సిటీలు



- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కోర్సులు
- టెక్నాలజీ కాంపిటెన్సీ వచ్చేలా విద్యార్థులకు శిక్షణ
- రాష్ట్ర యువతకు అంతర్జాతీయస్థాయిలో అత్యుత్తమ నైపుణ్యాలు
- ఉద్యోగాల కల్పనపై సమీకృత పోర్టల్ ద్వారా సమాచారం
- విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు
- ప్రపంచంతో పోటీ పడేలా యూనివర్సిటీలు
- విద్యాధికారులకు సింఎం చంద్రబాబు సూచన
- సీఎం చంద్రబాబు

అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్** విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చేలా వివిధ కోర్సులు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కోర్సుల ఫోర్ క్యాస్టింగ్ జరగాలని సీఎం సూచనలు చేశారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం విద్యాశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధిపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అందిస్తోన్న కోర్సులను రీస్ట్రక్చరింగ్ చేయాని సీఎం దిశానిర్దేశం చేశారు. రీసెర్చ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా విద్యా వ్యవస్థ మార్పులను అందిపుచ్చుకోవాలని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయాలు పరిశోధనలు, ఆవిష్కంణలకు కేంద్రాలుగా మారాలని పేర్కొన్నారు. గేమ్ చేంజర్‌లుగా మారనున్న లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ లాంటి రంగాల్లోనూ కొత్త కోర్సులు రావాలని సూచించారు. డిమాండ్‌కు



అనుగుణంగా ఈ కోర్సులు రావాల్సిన అవసరముందన్నారు. క్వాంటం టెక్నాలజీపై రాష్ట్రంలో మొట్ట మొదటగా కోర్సును ప్రారంభించటంపై ఆంధ్రా యూనివర్సిటీని సీఎం అభినందించారు. ఏపీలోని విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయంగా పోటీ పడాలని దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 200 యూనివర్సిటీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.



## తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

- తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్ /అమరావతి,ఐఎన్‌బిటైమ్స్ తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో వాతావ రణ శాఖ ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. ద్రోణి ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు

- మిగతా 2లో

## పిల్లల దత్తతలో జాగ్రత్తలు తీసుకోవాలి

**మంత్రి సీతక్క సూచన**



మిగతా 2లో



# మందుల సరఫరా వ్యవస్థలో సమగ్ర మార్పులు

- ప్రత్యేక ఏజెన్సీ ద్వారా అధ్యయనం!
- ప్రస్తుత మందుల వినియోగ జాబితాలపై పునఃపరిశీలన
- , ఫార్మసిస్టుల మధ్య సమన్వయం పెరగాలి
- అసుపత్రుల్లో రెగ్యులర్ మందులకు కొరత లేదు
- త్వరలో మరో 380 రకాల మందులు అసుపత్రులకు సరఫరా చేస్తాం
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

ప్రభుత్వాసుపత్రులకు జరిగే మందుల సరఫరా వ్యవస్థలో సమూల మార్పులను తెస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. మందుల కొనుగోళ్లు, అసుపత్రులకు పంపిణీ, రోగులకు అందించే వరకు వివిధ సాయిల్లో జరుగుతున్న ప్రస్తుత ప్రక్రియను ప్రత్యేక ఏజెన్సీ ద్వారా పునఃస్సమీక్ష చేయిస్తామని స్పష్టంచేశారు. అలాగే ప్రస్తుతం అసుపత్రులకు ఎసెన్షియల్ మెడిసిన్ లిస్ట్ (ఈఎంఎల్), ఆడిషనల్ మెడిసిన్ లిస్ట్ (ఏఎంఎల్) జాబితాలో ఉన్న మందులు, వాటి సరఫరా, మార్కెట్లో కొత్తగా అందుబాటులోనికి వచ్చిన కాంబినేషన్ మందుల వాడకం గురించి కూడా అవసరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు.



## పశుసంవర్ధక రంగానికి నూతన దిశా నిర్దేశం

- పశుసంవర్ధక మార్గదర్శిని" ఈ
- మేగజైన్‌తో రైతులకు శాస్త్రీయ మార్గనిర్దేశం
- పాడి పశువుల నుంచి కోట్ల ఆర్థిక వృద్ధి
- రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

మిగతా 2లో

అమరావతి,ఐఎన్‌బిటైమ్స్

రాష్ట్రంలో పశుసంవర్ధక రంగ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలనే ఉద్దేశంతో "పశు సంవర్ధక మార్గదర్శిని" ఈ-మేగజైన్‌ను రాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రారంభించారు.

## యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

**ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రస్తుతం అత్యావశ్యకం వీడ్కోలు సన్మానంలో డిజిపి శివధర్ రెడ్డి కొత్త డిజిపి సివి ఆనంద్‌కు అభినందనలు**




హైదరాబాద్,ఐఎన్‌బిటైమ్స్

రాష్ట్ర డీజీపీ బి. శివధర్‌రెడ్డికి తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనమైన వీడ్కోలు లభించింది. గురువారం ఆయన రిటైర్డ్ అవుతున్న సందర్భంగా పోలీస్ అధికారులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ..32 ఏళ్ల సుదీర్ఘకాలంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులు మిగిలాయన్నారు

మిగతా 2లో

## సీతారాం ఆత్మహత్యలో చీకటి కోణం

**భార్య అక్రమ సంబంధాలతో తీవ్ర మనోవేదన తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డ టెక్కీ సూసైడ్ నోట్ ఆధారంగా వివరాలు వెల్లడి**



2లో

# రీసెర్చ్ సెంటర్లుగా యూనివర్సిటీలు

ప్రతీ యూనివర్సిటీకి ఏదో ఒక పారిశ్రామిక సంస్థ అనుసంధానమై ఉండేలా చూడాలని సూచనలు చేశారు. యూనివర్సిటీల్లో జర్మన్ సహా వివిధ విదేశీ భాషల్లో శిక్షణ కోసం ఓ విభాగం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను అందిపుచ్చుకునేలా ప్రాథమిక స్థాయి నుంచి పీజీ వరకూ వివిధ పాఠ్యాంశాలను మార్పు చేయటంతో పాటు కెరీర్ బిల్డింగ్, కేరక్టర్ బిల్డింగ్ జరిగేలా ఉండాలన్నారు. ఆరోగ్యం, టెక్నాలజీతో పాటు బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేర్పించేలా ఈ పాఠ్యాంశాలు ఉండాలని సూచించారు. దీని కోసం ఐఐటీ చెన్నై సహా వివిధ ప్రతిష్టాత్మక సంస్థల నుంచి సిఫార్సులు తీసుకుని విద్యాశాఖలో అమలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. యూనివర్సిటీ రికార్డులను కూడా ఆన్‌లైన్ చేయాలని సూచించారు. త్వరలో రాష్ట్రంలో వివిధ ప్రతిష్టాత్మక సంస్థలు లాజిస్టిక్స్, ఏవియేషన్, హార్టికల్చర్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు.

**త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేషన్ కాంక్లేవ్..**

విద్యార్థులకు అన్ని పోషకాలూ అందేలా మధ్యాహ్న భోజన మెనూను రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. విద్యార్థుల మానసిక, భౌతిక ఎదుగుదలకు అనుగుణంగా ఆహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా తల్లితండ్రులు కూడా విద్యార్థుల హాజరు, వారి పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా అత్యుత్తమ టీచర్లతో వీడియో మాధ్యమంలో పాఠాలు చెప్పిస్తే బోధనలో నాణ్యత పెరుగుతుందని సూచనలు చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లోనూ సాంకేతికతతో కూడిన ఉత్తమ విద్యను అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే పీ4 లాంటి కార్యక్రమాలను అనుసంధానం చేసుకుని మౌలిక సదుపాయలను మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు కొత్త ఆలోచనలు వచ్చేలా విద్యార్థులతో ఓ ఏఐ కాన్ఫరెన్సు నిర్వహించాలని స్పష్టం చేశారు. దానికి స్టూడెంట్స్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ గా పేరు పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఆటిజం సహా దివ్యాంగ విద్యార్థులకు విద్యాబోధనలో ఎలాంటి ఆటంకాలు లేకుండా శ్రద్ధ తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. క్రీడలతో పాటు మానసికోల్లాసానికి కో-కరిక్యులర్ యాక్టివిటీస్ ను పెంచాలని అన్నారు. ఇంటర్ లో విద్యార్థులకు వివిధ కాంబినేషన్లలో కోర్సులు అందుబాటులో ఉండేలా చూడాలని దీనిపై అధ్యాప కులకు కూడా రీఓరియంటేషన్ నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల్లో టెక్నాలజీ కాంపిటెన్సీ పెరిగేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ముస్తాబు కార్యక్రమం ద్వారా పరిశుభ్రతా



అంశాలపై విద్యార్థుల్లో ఎలాంటి మార్పులు వచ్చాయన్నది అధ్యయనం చేయాలన్నారు. పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

**నైపుణ్యాలపై ర్యాండమ్ స్కిల్ ఆడిట్..**

రాష్ట్రంలోని యువత ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఏమేరకు నైపుణ్యాలు కలిగి ఉన్నారో ర్యాండమ్ స్కిల్ ఆడిట్ నిర్వహించాలని సీఎం సూచనలు చేశారు. ఈ విషయంలో ప్రపంచ స్థాయి అత్యుత్తమ నైపుణ్యాలు మన యువతకు అందేలా చేయాలని.. దీని కోసం ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక సంస్థలతో అనుసంధానం చేసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు అవసరమైన సూచనలు చేసేందుకు స్కిల్ గ్యాప్ అడ్వైజర్లను ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు.

## మందుల సరఫరా వ్యవస్థలో సమగ్ర మార్పులు

ఈ క్రమంలో ప్రస్తుత అవసరాలకు తగ్గట్లు అవసరంలేని వాటిని తొలగించి, అవసరమైన వాటిని జాబితాలోనికి చేరుస్తామన్నారు. ఫార్మసీ రంగ నిపుణులు, వైద్యులు, సూపరింటెండెంట్లు, ఫార్మసిస్టుల అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటామన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీఎంఎస్ఐడీసీ) అదధికారులు, పలు బోధనాసుపత్రుల సూపరింటెండెంట్లు సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఫార్మసీ ఆఫీసర్లతో ప్రభుత్వాసుపత్రుల్లో మందుల లభ్యత, ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాల కింద వినియోగించే మందుల సరఫరాలో జాప్యం జరగకుండా ఉండేందుకు ప్రస్తుత విధానం ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాల ద్వారా కాకుండా సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి నేరుగా ఆసుపత్రులకు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోకల్ పర్చేజింగ్ విధానంలో ఆసుపత్రులు సూపరింటెండెంట్ల ద్వారా జరిగే మందుల కొనుగోళ్ళ వివరాలను ఈ-ఔషధి పోర్టల్'లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఈ విధానం అమల్లో లేనందున మందుల కొనుగోళ్ల గురించి, అవి అందుబాటులో ఉన్నాయా? లేవా? లేదా అన్న వివరాలు తెలియటం లేదని తెలిపారు. వైద్యులు రోగులకు రాసే 'ప్రిసప్షన్లోని మందుల గురించి కూడా ఆడిటింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ (వర్చువల్ ద్వారా) వెల్లడించారు. ఆసుపత్రుల వారీగా ఉన్న మందుల వివరాలను ఇతర ఆసుపత్రుల వారు 'ఆన్లైన్లో తెలుసుకునే అవకాశాన్ని కల్పిస్తామని, తద్వారా అవసరాలకు తగ్గట్లు మందులను స్థానికంగానే సర్దుబాటు చేసుకునేందుకు అవకాశం లభిస్తుందని తెలిపారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్లలో కొరతగా ఉండే మందుల వివరాలు (నాన్ ఆవైలబులిటీ సర్టిఫికెట్) ఆన్లైన్లో సూపరింటెండెంట్లు తెలుసుకునే అవకాశాన్ని కల్పిస్తామని కూడా తెలిపారు.

## ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

అమరావతి,ఏప్రిల్30 ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఫలితాలను ప్రకటించారు. టెన్త్ ఫలితాల్లో 85.25 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 81.14 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే ఈసారి మెరుగైన ఫలితాలు వచ్చాయి. టెన్త్ ఫలితాల్లో బాలికలు ముందంజలో ఉన్నారు. బాలికలు 87.90 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 82.68 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. 72.8 నుంచి 78.39కి ఉత్తీర్ణత శాతం పెరిగింది. వాట్సాప్ 'మన మిత్ర' సేవ ద్వారా 9552300009కు మెజేజ్ పంపి ఫలితాలను తెలుసుకోవచ్చు. టెన్త్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు. 'మీ కృషి, అంకితభావం ఫలించాయి. కర్నూలు జిల్లా - 71.08,విశాఖపట్నం - 89.51,గుంటూరు - 88.89,తూర్పు గోదావరి - 88.49, కృష్ణా జిల్లా- 88.06, ఎన్టీఆర్ జిల్లా -87.91,నెల్లూరు - 87.37,అనంతపురం - 77.17, చిత్తూరు- 76.69 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మొత్తం హాజరైన విద్యార్థులు - 6,18,131కాగా, ఉత్తీర్ణులైన విద్యార్థులు - 5,26,954 పాసయ్యారు. రీకౌంటింగ్ / రీ-వెరిఫికేషన్: ఫలితాలపై అసంతృప్తి ఉన్న విద్యార్థులు మే 1 నుంచి మే 7వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.500, రీ-వెరిఫికేషన్‌కు రూ.1,000 ఫీజు చెల్లించాలి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని వారి కోసం మే 25 నుంచి జూన్ 4 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. అపరాధ రుసుము లేకుండా మే 9 వరకు, రూ.50 అపరాధ రుసుముతో మే 10 నుంచి మే 25 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. స్జబెక్టు వారీగా మార్కుల మెమోలు నాలుగు రోజుల్లో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.

## సీతారాం ఆత్మహత్యలో చీకటి కోణం

హైదరాబాద్,ఏప్రిల్30: రాష్ట్రంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో కలకలం సృష్టించిన టెకీ సీతారాం ఆత్మహత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో సీతారాం రాసిన 19 పేజీల సూసైడ్ నోట్ బయటకు రావడంతో ఆత్మహత్యకు గల కారణాలు తెలిశాయి. భార్య ఇతరులతో శారీరక సంబంధాలతో విసిగిపోయి సీతారాం ఆత్మహత్య చేసుకున్నట్టు నోట్ ద్వారా వెల్లడించాడు. తను వద్దని చెప్పినా వినలేదని సీతారాం పేర్కొన్నాడు. ఏపీలోని మార్కాపురానికి చెందిన సీతారాం, నంద్యాలకు చెందిన రేణుకకు 2018లో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. సీతారాం సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. సీతారాం కుటుంబం బాచుపల్లిలో స్థిరపడింది.

అయితే రేణుక తన భర్తకు తెలియకుండా ముగ్గురితో అక్రమ సంబంధం పెట్టుకొని, ప్రైవేట్ వీడియోలు తీసుకుంది. ఆ దారుణాలు చూడలేక భర్త సీతారం హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. భర్తకు తెలియకుండా ముగ్గురితో అక్రమ సంబంధం పెట్టుకున్న రేణుక రమణారెడ్డి అనే వ్యక్తితో కలిసినప్పుడు ప్రైవేట్ వీడియోలు తీసుకుంది. ఆ వీడియోలను రమణారెడ్డి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా.. తన భార్య నిజ స్వరూపం తెలిసిన సీతారాం ఫిబ్రవరి నెలలో 19 పేజీల సూసైడ్ లేఖ రాసి హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

## పిల్లల దత్తతలో జాగ్రత్తలు తీసుకోవాలి

హైదరాబాద్,ఏప్రిల్30 పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. దత్తత కావాలనుకున్న వారు ఐసీడీసీని సంప్రదించాలని సూచించారు. శుక్రవారం కాచిగూడ బస్ టెర్మినల్‌లో అమ్మఒడి తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని, కాచిగూడ రైల్వేస్టేషన్‌లో పిల్లల దత్తత కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. సమ్మక్క - సారలమ్మ జాతరలో పిల్లల తల్లులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో, జన సమూహ ప్రాంతాల్లో, బస్సు టెర్మినల్, రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలో తల్లిపాల ఫీడింగ్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

హెచ్చరించారు.అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఫలితంగా.. ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా పిడుగులతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో గంటకు 50- 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముంది. శుక్ర, శనివారాల్లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవడం సహా గంటకు సుమారు 40 - 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో వేడి, తేమ సహా అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడనున్నట్టు సమాచారం. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. ద్రోణి/వాయు అస్థిరత ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది. అంతర్గత మహారాష్ట్ర సహా దానిని ఆనుకుని ఉన్న తెలంగాణపై సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో ఒక ప్రతిచక్రవాత వలయం ఏర్పడింది. దీంతో రానున్న మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు

వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉంది.ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్, వరంగల్, ఆదిలాబాద్, విశాఖ, విజయవాడ, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. తెలంగాణలో వడదెబ్బ మృతుల సంఖ్య పెరిగిపోతోంది. పగలంతా ఎండ కొడుతుండగా.. సాయంత్రం మాత్రం అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు గురు, శుక్రవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఏపీలోనూ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు.

## యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట




. వృత్తిలో భాగంగా పలు సంస్కరణలు తీసుకొచ్చా మన్నా రు. పోలీసింగ్ విధానంలో నేడు అనేక మార్పులు చోటు చేసుకు న్నా యని, యువ పోలీస్ అధికారు లు డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. సర్వీసులో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా, పదవీ విరమణ పొందిన శివధర్ రెడ్డికి నూతన డీజీపీగా నియామకమైన సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని పలు సంస్కరణలు తీసుకొచ్చారని ప్రశంసించారు. తన సూచనలు, సలహాలు తీసుకునేందుకు తాను సిద్ధమేనని సీవీ ఆనంద్ తెలిపారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు. గతం కంటే ఇప్పుడున్న పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ నడిపించామని తెలిపారు. భవిష్యత్తుకు అనుగుణంగా పోలీస్ శాఖను సిద్ధం చేశామని చెప్పారు. 'నా స్వరాష్ట్రానికి నన్ను డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. సీఎం ఎన్నో కీలక బాధ్యతలు అప్పగించారు. నేను ఈ స్థాయికి రాడానికి కారణమైన నా గురువులకు ధన్యవాదాలు. యంగ్ పోలీస్ వల్ల పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి. పోలీస్ పవర్ అంటే గౌరవంగా జీవించడం. సమష్టి కృషి వల్లే ఈ స్థాయిలో ఉన్నాను. నా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు.

## పశుసంవర్ధక రంగానికి నూతన దిశా నిర్దేశం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది రైతులు పాడి పశువులు, సన్న జీవాలు, నాటు కోళ్ల పెంపకంతో అనుబంధం కలిగి ఉన్నారని తెలిపారు. 2025--26 సంవత్సరానికి పశుసంవర్ధక శాఖ ద్వారా రూ.1,76,151 కోట్ల స్థూల విలువ వృద్ధి నమోదవడం ఈ రంగ ప్రాధాన్యతను స్పష్టంగా చూపుతోందన్నారు. అయినప్పటికీ సంప్రదాయ యాజమాన్య పద్ధతులు, కూలీల కొరత, పశుగ్రాసాల లోపం, పెరుగుతున్న దాణా ఖర్చులు వంటి సమస్యల కారణంగా ఆశించిన స్థాయి వృద్ధి సాధ్యంకావడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత శాస్త్ర సాంకేతిక రంగాల వైపు మొగ్గు చూపుతున్నప్పటికీ, అదే సమయంలో పశు సంవర్ధక రంగాన్ని వాణిజ్య సరళిలో అభివృద్ధి చేసుకునే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. పాడి పశువులు, జీవాలు, నాటు కోళ్లు, పందుల పెంపకం వంటి రంగాల్లో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.విశాఖపట్నంలోని రాష్ట్ర పశుగణ యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల వ్యవస్థాపక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 1500 మంది శిక్షణ పొందగా, అందులో సుమారు 200 మంది రైతులు వాణిజ్యపరంగా లాభసాటిగా పశుసంవర్ధక కార్యకలాపాలను విజయవంతంగా ప్రారంభించినట్లు వెల్లడించారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన "పశు సంవర్ధక మార్గదర్శిని" ఈ-మేగజైన్‌ను ఏప్రిల్ నెల నుండి (http://www.apahsmile.in) "స్మైల్" వెబ్‌సైట్‌తో పాటు రిలయన్స్ ఫౌండేషన్ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ మేగజైన్‌లో పశు ఆరోగ్యం, పునరుత్పత్తి, పోషణ, యాజమాన్యం, మార్కెటింగ్, ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై సమగ్ర సమాచారం, విజయగాథలు, నిపుణుల సూచనలు, రైతుల సందేహాలకు సమాధానాలు అందించబడతాయని చెప్పారు. అలాగే, గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్న పశు సంవర్ధక సహాయకులు, గోపాల మిత్రులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చేరవేయడంలో కూడా ఈ-మేగజైన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

పశుసంవర్ధక రంగాన్ని సేంద్రియ, వాణిజ్య పద్ధతుల్లో అభివృద్ధి చేస్తే ఒక్క ఎకరం నుంచి సంవత్సరానికి రూ.5-6 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశముందని మంత్రి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించినట్లుగా ప్రతి ఇంటిలో ఒక ఎంట్రప్రెన్యూర్ ఏర్పడి, వ్యక్తిగత అభివృద్ధితో పాటు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ డా.వై. సింహాచలం, జాయింట్ డైరెక్టర్ డా. బైరాగి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మైక్రో ఫైనాన్స్ స్కామ్ కేసు

హైదరాబాద్,ఏప్రిల్30 తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తోన్న మైక్రో ఫైనాన్స్ స్కామ్ కేసు కీలక మలుపు తిరిగింది. సింగర్ మంగ్లీ సోదరుడు శివ చౌహాన్ అకౌంట్‌కు నిందితుడు రమావత్ మధు నగదు పంపినట్లు పోలీసులు గుర్తించారు. కేసు విచారణలో భాగంగా రమావత్ మధు అకౌంట్‌ను పరిశీలించగా.. మంగ్లీ సోదరుడు శివ చౌహాన్ అకౌంట్‌కు డబ్బులు పంపినట్లు తేలింది. మూడుసార్లు నగదు ట్రాన్స్‌ఫర్ అయినట్లు పోలీసులు గుర్తించారు. డబ్బులు పడిన రోజే ఖాతా నుంచి విత్ డ్రా చేసినట్లు నిర్ధారించారు. అయితే, ఎంత మేర నగదు ట్రాన్స్‌ఫర్ అయ్యిందో అధికారులు ఇంకా వెల్లడించలేదు. మరోవైపు రమావత్ మధు అకౌంట్‌ను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం(ఈవోడబ్ల్యూ) సీజ్ చేసింది.

రమావత్ మధు, హిమకాంత్‌రెడ్డి, శివ చౌహాన్‌కు చెందిన అకౌంట్ల పూర్తి వివరాలను ఇవ్వాలని సంబంధిత బ్యాంకులకు పోలీసులు లేఖ రాశారు. మరోవైపు నిందితులతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఈ కేసులో తమ పేర్లను అనవసరంగా లాగుతున్నారని మంగ్లీ, ఆమె సోదరుడు శివ చౌహాన్ ఆరోపిస్తున్నారు. కాగా, నిందితుడు రమావత్ మధు..

అధిక వడ్డీ పేరుతో వేల మంది నుంచి వందల కోట్ల రూపాయలు వసూలు చేశాడని ఆరోపణలు ఉన్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలు కల్పిస్తాం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం ఏప్రిల్ 30 : ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సకల సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.ఏపీహెచ్ఎంఈఎల్ సంస్థ సీఎస్ఆర్ కింద మంజూరు చేసిన రూ.22.50 లక్షల నిధులతో కొండపల్లి మున్సిపాలిటీలోని జెడ్పి బాలికోన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ (భోజన శాల) నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో మైలవరం నియోజవర్గంలో పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

కొండపల్లిలోని బాలికల హైస్కూలును, జి.కొండూరు మండలం కుంటముక్కలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలను దత్తత తీసుకుని వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమాల పేరిట నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. నేడు టెన్త్ ఫలితాలు విడుదల అవుతున్నాయని, విద్యార్థులు ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన వారినిఅభినందించారు .గత ఏడాది నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో సత్తా చాటిన టెన్త్, ఇంటర్ విద్యార్థులకు మైలవరంలో ప్రత్యేకంగా షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో భాగంగా బ్రేక్ఫాస్ట్ విత్ ఎమ్మెల్యే నిర్వహించామన్నారు.ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, విద్యార్థుల మధ్య స్నేహపూర్వకమైన పోటీతత్వం ఉండాలన్నారు. తల్లిదండ్రులు పర్యవేక్షణ కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో బోధిం చినప్పుడే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, బ్యాగ్, బుక్స్ అన్నీ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందన్నారు.విద్యార్థులు వారిలోని ప్రతిభకు, సృజనాత్మకను జోడిస్తే వారి భవిష్యత్తు చాలా బాగుంటుందన్నారు. విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధితో మన ప్రాంతంలో అపారమైన విద్య, ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా స్కూల్ రెడీనెస్ మేళ




ఐ ఎన్ బి టైమ్స్ చందర్లపాడు ఏప్రిల్ 30 : చందర్లపాడు సెక్టార్ పరిధిలోని స్థానిక అంగన్వాడి కేంద్రంలో గురువారం స్కూల్ రెడీనెస్ మేళ అత్యంత ఉత్సాహకరంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత మాట్లాడుతూ అంగన్వాడి యొక్క విశిష్టతను తెలుపుతూ మూడు సంవత్సరముల నుండి ఐదు సంవత్సరాలు నిండిన అంగన్వాడి పిల్లలను ప్రైమరీ పాఠశాల విద్య కొరకు సిద్ధం చేయడమే లక్ష్యంగా భావిస్తున్నామని తెలియజేస్తూ ప్రీ స్కూల్ పిల్లలకు సర్టిఫికెట్స్ అందించి వారిని ప్రైమరీ స్కూల్ లో జాయిన్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గౌరవనీయులు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు రామారావు, పద్మ నందిగామ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, అంగన్వాడి వర్కర్స్ దుర్గాంబ, పి నిర్మల, పద్మ తల్లులు తండ్రులు పిల్లలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కూకట్పల్లి నోవా ఐ వి ఎఫ్ సెంటర్లో గుజరాత్ పోలీసుల సోదాలు..?

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి మానవ అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్ ను అరెస్ట్ చేసిన గుజరాత్ పోలీసులు, మురుగన్తో సంబంధాలు ఉన్న సికింద్రాబాద్లోని పర్టీ9, కూకట్పల్లిలోని నోవా ఐ వి ఎఫ్, బంజారాహిల్స్ లోని మరో ఐ వి ఎఫ్ కు సంబంధాలు ఉన్నట్లు గుజరాత్ పోలీసులు పదాలు నిర్వహిస్తున్నారు, ఇప్పటివరకు మురుగన్ గ్యాంగ్ 25 మంది చిన్నారులను అక్రమ రవాణా పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తెలుస్తుంది, మురుగన్ ఏడాది క్రితం జైలు జీవితం గడిపి బయటకు వచ్చినట్లు సమాచారం...

# శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ ఆదాయం




ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి. ఏప్రిల్ 20:పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు, అమ్మవారి భక్తులు, కానుకలు మరియు ముడుపులు హుండి నందు సమర్పించిన వాటిని దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, మరియు కారంపూడి గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి హనుమంతరావు పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది మరియు భక్తులు లెక్కించగా 51 రోజులకు గాను అమ్మవారి హుండీ ఆదాయం రూ 26,72,462/-ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ కె.ఆదిశేష నాయుడు తెలిపారు.

# కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఏప్రిల్ 30:మండల పరిధిలోని కమ్మవారిపాలెం గ్రామంలో గురువారం నాడు ఆర్.సి.యం చర్చి ఆవరణలో శంకర్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య శిబిరంలో చికిత్స పొందుతున్న గ్రామస్థులను పలకరిస్తూ, వారికి అందుతున్న వైద్యసేవలగురించితెలుసుకున్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి నిపుణులైన వైద్యులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.అదేవిధంగా, అవసరమైన వారికి మెరుగైన చికిత్స అందేలా అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమితులైన మేకల మైకల్ కి శుభాకాంక్షలు

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 30 నన్ను క్రిస్టియన్ మైనారిటీ కోఆర్డినేటర్ గా నియమించడానికి సహకరించిన దీపక్ జాన్ చైర్మన్ కి కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ కి మరి ముఖ్యంగా నా తమ్ముడు శేరి సతీష్ రెడ్డికి, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి, మైనార్టీ నాయకులకి డివిజన్ ప్రెసిడెంట్ లకి మహిళా కాంగ్రెస్ నాయకులకి వివిధ సంఘాల నాయకులు, నాయకురాలకి అందరికీ చేతులు జోడించి నమస్కరించి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



# శ్రీ లక్ష్మీ పేరంటాలమ్మ తిరునాళ్లలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఏప్రిల్ 30 : నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో గురువారం నాడు శ్రీ లక్ష్మీ పేరంటాలమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూటమి నేతలు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో కలిసి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సౌమ్య , విశేష పూజలలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆమెకు ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారి తిరునాళ్ల వైభవాన్ని మరింత పెంచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు. లింగాలపాడు గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ పేరంటాలమ్మ అమ్మవారి ఆలయం స్థానిక భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా ఉంది. ప్రతి సంవత్సరం జరిగే తిరునాళ్లు భారీ సంఖ్యలో భక్తులను ఆకర్షిస్తాయి.ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా స్థానిక సంస్కృతి మరియు ఆధ్యాత్మిక సంప్రదాయాలను గౌరవించడంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారంలో తన నిబద్ధతను మరోసారి చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, ఆలయ ధర్మకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే సౌమ్య ని సన్మానించారు.

# పోలీసు అధికారుల సేవలు వెలకట్టలేనివి

సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 30

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో 30.04.2026 నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఏడు మంది పోలీసు సిబ్బందిని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ, రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ, యూనిఫాం పోలీస్కు రెండో చర్మంలాంటిదని, ప్రజల కన్నీరు తుడిచి, వారికి సేవలు అందించిన ప్రతి పోలీసు అధికారి పదవీ విరమణ సమయంలో గర్వపడాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి తన కుటుంబానికి రుణపడి ఉండాలన్నారు. పోలీసులు విధుల నిర్వహించే క్రమం లో వారి కుటుంబ సభ్యులు ఎన్నో త్యాగాలు చేస్తారని గుర్తు చేశారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, సమాజంలోని పౌరులతో సానుభూతితో, గౌరవంతో మెలగాలని సూచించారు. పదవీ విరమణ చేసిన పోలీసులు తమ అనుభవంతో పోలీస్ శాఖకు అవసరమైనప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ బీ ఏడీసీపీ రవికుమార్ డిసీపీగా ప్రమోషన్ పొందినందుకు సీపీ అభినందనలు తెలిపారు.

తన పదవీ విరమణ సందర్భంగా ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు చేరువయ్యేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఒక కానిస్టేబుల్ కుమారుడిగా కెరీర్ను ప్రారంభించి, నేడు డీసీపీ స్థాయికి ఎదగడం పట్ల గర్వంగా ఉందన్నారు. పోలీస్ శాఖలో శారీరక శ్రమతో పాటు 'హ్యూమన్ ఇంటెలిజెన్స్' మరియు మేధోపరమైన కృషి ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు. తన విజయ ప్రస్థానంలో కుటుంబ సభ్యుల తోడ్పాటు మరవలేనిదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

సైబరాబాద్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిలో ట్రాఫిక్ 2 డీసీపీ రంజన్ రతన్ కుమార్, ఎస్బీ ఎస్ఐ పి. వెంకట్ రెడ్డి, ఏఆర్ఎస్ఐ కె. మురళీధర్ సంగారెడ్డి జిల్లా అటాచ్మెంట్తో సీఏఆర్ హెడ్క్వార్టర్స్లో, ఏఆర్ఎస్ఐ ఎన్. కృష్ణ సీఏఆర్ హెడ్క్వార్టర్స్లో, ఏఎస్ఐ వి. వెంకట సూర్యనారాయణ రాజు ఈఓడబ్ల్యూ సైబరాబాద్లో, డి. రాములు మోకిల పోలీస్ స్టేషన్లో, అలాగే జి. అశోక్, బార్బర్, సీఏఆర్ హెడ్క్వార్టర్స్లో విధులు నిర్వహిస్తూ తమ పదవీ విరమణ పొందారు. వీరి సేవలను అధికారులు అభినందిస్తూ, భవిష్యత్తులో ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, ఎస్బి ఏడీసీపీ రవికుమార్, మరియు వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కూటమిని కూల్చేదాకా నిద్రపోను

**అంబటి రాంబాబు ప్రకటన**




కడప,ఏప్రిల్30 సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కడప జిల్లా వేంపల్లి పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. సీఐ నరసింహులు ఆయన్ను విచారించారు. తెదేపా మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఫిర్యాదు మేరకు ఫిబ్రవరి 1న పోలీసులు అంబటిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. విచారణ అనంతరం అంబటి రాంబాబు పులివెందుల బయలు దేరారు. తప్పుడు వాగ్దానాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని కూలదోసే దాకా తగ్గేదే లేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు. తనపై బనాయించిన అక్రమ కేసుల విచారణలో భాగంగా గురువారం ఆయన జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన కూటమి తీరుపై మండిపడ్డారు. తొలుత గండి వీరాంజనేయ దేవస్థానానికి వెళ్లిన అంబటి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇడుపులపాయలోని వైఎస్సార్‌ఘాట్‌ను సందర్శించి మహానేత రాజశేఖర్‌రెడ్డి కి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలోనే కూలుస్తామని ఆయన ప్రతిజ్ఞ చేశారు. వైఎస్ జగన్‌ను మళ్లీ అధికారంలోకి తెచ్చే వరకూ అలుపెరగని పోరాటం చేస్తామని.. ఈ పోరాటంలో ఎన్ని కుట్రలు, దాడులు, కేసులు, జైళ్లు ఎదురైనా ధైర్యంగా పోరాడతామని.. వైఎస్సార్ సాక్షిగా ఇదే నా ప్రతిజ్ఞ అని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అంబటి రాంబాబుపై అక్రమ కేసు బనాయించింది కూటమి ప్రభుత్వం. ఈ వ్యవహారంలో అంబటి తన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకుని క్షమాపణలు కూడా చెప్పారు. అయినా కూడా వినకుండా టీడీపీ గూండాలు ఆయన ఇల్లు, ఆఫీస్‌పై దాడి చేసి విధ్వంసం సృష్టించాయి. ఈ కేసులో ఎవరినీ అరెస్ట్ చేయకపోగా.. టీడీపీ నేతల ఫిర్యాదు నేపథ్యంతో అంబటిపైనే కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

రెండువారాల పాటు రాజమండ్రి జైల్లో ఉన్న ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. అప్పటి నుంచి దాడి చేసిన వాళ్లపై, కస్టడీలో తనను టార్చర్ చేసిన పోలీసు అధికారులపై చర్యలు కోరుతూ ధర్మ పోరాటం చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ కేసుల విచారణలో భాగంగా.. వేంపల్లి, పులివెందుల పోలీస్ స్టేషన్లలో విచారణకు అంబటి హాజరయ్యారు.

# ఇక కొత్త ఆయుధంతో విరుచుకు పడతాం

**అమెరికాకు ఇరాన్ నేవీ కమాండర్ హెచ్చరిక**



టెహ్రాన్,ఏప్రిల్30:అమెరికా– ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రమవుతోన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రు బలగాలపై త్వరలోనే కొత్త ఆయుధంతో విరుచుకుపడను న్నట్లు తెలిపారు. ఆ ఆయుధం అమెరికాను తీవ్రంగా భయపెడుతుం దని హెచ్చరిం చారు. దిగ్బంధనాన్ని ఎత్తివేస్తేనే.. హర్మూజ్‌ను తెరుస్తామంటూ ఇరాన్ చేసిన ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ) తిరస్కరించారు. ఈ క్రమంలో ఇరాన్ నుంచి తాజా హెచ్చరికలు వచ్చాయి. 'అతిత్వరలో శత్రు బలగాలపై కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం. అది వారిని తీవ్రంగా భయపెట్టనుంది. అది వారి పక్కనే ఉంది. దానితో వారికి గుండెపోటు కూడా రావొచ్చు' అని షారమ్ ఇరానీ పేర్కొన్నారు. అయితే, ఆ ఆయుధం ఏంటి అనే విషయాన్ని మాత్రం ఆయన స్పష్టంగా వెల్లడించలేదు. హర్మూజ్ ను దిగ్బంధించి.. ఇరాన్‌ను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసి, చర్చలకు తీసుకురావాలనే అమెరికా వ్యూహాన్ని ఆయన కొట్టిపారేశారు. అమెరికాకు చెందిన విమాన వాహక నౌక యూఎస్‌ఎస్ అబ్రహాం లింకన్‌పై తమ దళాలు దాదాపు ఏడు క్షిపణులతో విరుచుకుపడ్డాయన్నారు. దీంతో అది కొన్ని రోజులు కార్యకలాపాలను నిర్వహించలేకపోయిందన్నారు. అమెరికా దిగ్బంధనం ఉన్నప్పటికీ.. నౌకలు కొన్ని తమ ఓడరేవుల నుంచి వెళ్తున్నాయన్నారు. మరికొన్ని వాటి గమ్యస్థానాలకు కూడా చేరుకుంటున్నాయని వెల్లడించారు. ఈసందర్భంగా యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన తమ ప్రజల కోసం చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన ప్రతిజ్ఞ చేశారు. శత్రువులు పశ్చాత్తాపం చెందేవరకు వారిని దెబ్బ కొడతామన్నారు.

# టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన బిసి గురుకులాలు

- **96.02 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు**
- **అభినందనలు తెలిపిన మంత్రి సవిత**



అమరావతి,ఏప్రిల్30 ఆంధ్రప్రదేశ్ పదో తరగతి ఫలితాల్లో ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలు మరో సారి తమ ప్రతిభను చాటుకు న్నా యి. ఈసారి 96.02 శాతం ఉత్తీ్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచాయి. ప్రభుత్వ పరిధిలో విద్యార్థుల సంఖ్యాపరంగా ఉన్న గురుకులాల్లో ఎంజేపీ సంస్థలు అగ్రస్థానంలో నిలవడం విశేషం. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించేలా, నరవాడ ఎంజేపీ పాఠశాలకు చెందిన విద్యార్థులు 596, 593 మార్కులు సాధించి విశిష్ట ఫలితాలు నమోదు చేశారు. మొత్తం 100 పాఠశాలల్లో 30 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం ఈ సంస్థల విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించింది. ఈ అద్భుత విజయంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది కృషి ఫలితంగానే ఈ మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. బీసీ విద్యార్థుల విద్యోన్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలిస్తున్నాయని అన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న ప్రోత్సాహక చర్యల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని, బీసీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంజేపీ బీసీ గురుకులాల ఈ విజయంతో ప్రభుత్వ విద్యా సంస్థలపై విశ్వాసం మరింత పెరిగిందన్నారు మంత్రి సవిత.. కాగా, ఈ ఏడాది 6,18,131 మంది టెన్త్ పరీక్షలు రాయగా.. 5,26,9654 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.. అంటే 85.25 శాతం ఉత్తీర్ణత సాధించారు.. బాలురు 82.68 శాతం పాస్ అయితే.. బాలికలు 87.9 శాతం పాస్ అయ్యి మరోసారి సత్తా చాటారు.. ఇక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు మే 25 నుంచి ప్రారంభమై జూన్ 4 వరకు కొనసాగనున్నాయి. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు తమ విద్యను కొనసాగించేందుకు మరో అవకాశం లభిస్తుంది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మే 1 నుంచి మే 9 వరకు పరీక్ష ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. నిర్దిష్ట గడువులోపు ఫీజు చెల్లించడం తప్పనిసరి అని అధికారులు సూచించారు. ఇక, ఫలితాలపై సందేహాలు ఉన్న విద్యార్థులకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం కూడా అవకాశం కల్పించారు. మే 1 నుంచి మే 7 వరకు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సరైన ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఘనంగా జుజ్జూరులో బుచ్చిం పేరంటాలమ్మ ప్రతిష్ట మహోత్సవం



ఐ ఎన్ బి టైమ్స్ వీరులపాడు ఏప్రిల్ 30 :
మండలంలో జుజ్జూరు గ్రామంలో గురువారం నాడు బుచ్చిం పేరంటాలమ్మ ప్రతిష్ట మహోత్సవం భక్తి శ్రద్ధలతోఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాయి. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా వేద మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ, గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. భక్తి భావం ప్రజలలో సానుకూల మార్పులను తీసుకువస్తుందని అన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడిమెట్ల లో శ్రీరాముడి పంచలోహ విగ్రహం లభ్యం



ఐ ఎన్ బి టైమ్స్ చందర్లపాడు ఏప్రిల్ 30:
మండల పరిధిలోని గుడిమెట్ల గ్రామం పక్కన ప్రవహిస్తున్న కృష్ణా నదిలో స్నానం చేయడానికి దిగిన వారికి రాముడి పంచలోహం విగ్రహం కాళ్ళకు తగలడం తో చూసి పోలీసులకు సమాచారం అందించారు.

రాముడు విగ్రహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ గ్రామం పూర్వం రాజులు పరిపాలించిన గ్రామంగా గుడిమెట్ల గ్రామంలోని వృద్ధులు అన్నారు . ఈ గ్రామంలో ఏడు కోటలు ఏడు పేటలతో 11వ శతాబ్దంలో అప్పటి రాజధాని గా గుడిమెట్ల గ్రామం విరాజిల్లిన గ్రామమని తమ పెద్దలు చెప్పుకునే వారని గ్రామస్తులు అన్నారు.అదే గ్రామంలో కృష్ణా నదిలో గతంలో లక్ష్మీదేవి పంచలోహ విగ్రహం లభ్యం కావడంతోఅప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆ విగ్రహాన్ని అందించారు.

ఇప్పుడు రాముడి విగ్రహం కృష్ణా నదిలో లభ్యం తో తమ ఆధ్యాత్మికంగా పర్యాటకంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నష్టాలతో ప్రారంభమైన మార్కెట్లు

**రూపాయి విలువ 95.07కు చేరిక**

న్యూఢిల్లీ,ఏప్రిల్30: దేశీయ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతుండటంతో చమురు ధరలు భగ్గమంటున్నాయి. దాంతో మన సూచీలపై బేర్ పట్టు బిగించింది. దాంతో ట్రేడింగ్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 1000 పాయింట్ల వరకు నష్టపోయింది. ఉదయం సెన్సెక్స్ 868 పాయింట్లు పతనమై, 76,623 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 278 పాయింట్లు క్షీణించి, 23,899 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ సూచీలో బజాజ్ ÷నాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, కోల్ ఇండియా, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ఉండగా.. ఎటర్నల్, శ్రీరామ్ ఫైనాన్స్, అల్ట్రా టెక్ సిమెంట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఎంఅండ్‌ఎం షేర్లు నష్టాల్లో ఉన్నాయి.

అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ క్షీణిస్తోంది. ఉదయం సెషన్‌లో తొలిసారి ఏకంగా 95.07 వద్ద ప్రారంభమై.. సరికొత్త జీవనకాల కనిష్ఠాన్ని తాకింది.

# మే2న నీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్,ఏప్రిల్30 నగరంలోని పలు ప్రాంతాలకు మే 2వ తేదీన 24గంటల పాటు తాగునీటి సరఫరాలో అంతరాయం తలెత్తుతుందని వాటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు. ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌లో ఉన్న 1.36ఎంఎల్ సామర్థ్యం గల పాత బ్యాలెన్సింగ్ ట్యాంక్ శుభ్రపరిచే పనులను మే 2న ఉదయం 6గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు చేపట్టనున్నారు. ఈ పనుల నేపథ్యంలో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో లోప్రెజంతో నీటిసరఫరా, గోషామహల్, కార్వాన్, గోల్కొండ,

కవాడిగూడ, జూబ్లీహిల్స్ సర్కిళ్ల పరిధుల్లో సరఫరాలో అంతరాయాలు తలెత్తనున్నాయని తెలిపారు. వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



న్యూఢిల్లీ,ఏప్రిల్30 అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం, డాలర్ బలపడడం వంటి కారణాలతో బంగారం ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వెళ్లిన బంగారం ధరలు ప్రస్తుతం తగ్గుతుండడంతో కొనుగోలుదారులకు కొంత ఊరట లభిస్తోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,430గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,37,890గా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,580గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,38,040గా ఉంది.

మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదల నమోదు చేశాయి. కిలోకు వంద రూపాయల మేర తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,64,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,54,900గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.రూ.2, 64,900గా, బెంగళూరులో రూ.రూ.2,54,900 ఉంది.